# హాతిమ్ ఔదార్యం

ఒకప్పుడు అరబ్ దేశములో 'హాతిమ్' అను రాజు ఉండెను. అతడు మిక్కిలి ఉదార స్వభావుడు, దయార్ద్రహృదయుడు. అందుచే, హాతిమ్‌యొక్క పేరు దేశమంతటను వ్యాపించెను. కాని ఆయనకు నౌఫల్ రాజుమాత్రము శత్రువుగా నుండెను.

ఒకసారి నౌఫల్ హాతిమ్‌పై దండెత్తి వచ్చెను. అప్పుడు హాతిమ్ "యుద్ధము చేయుటవలన జననష్టము, ధననష్టమే కాని, లాభము కొద్దియైనను లేదు" అని బాగుగా ఆలోచించి, రాజ్యము విడచి అడవులకు వెళ్లెను. అచ్చట ఒక గుహలో నివాసమేర్పరచుకొని, కాలక్షేపము చేయుచుండెను. నౌఫల్ హాతిమ్ రాజ్యమాక్రమించుకొనెను. ఆతని యొక్క దూతలు, హాతిమ్‌రాజ్యము విడచివెళ్ళిన సంగతి చెప్పిరి. అది

రేవతి

విని, నౌఫల్ "హాతిమ్‌ను పట్టి అప్పగించినవారికి ఐదు వందల మొహరీలు బహుమతి నిచ్చెదను" అని ప్రకటించెను. ఈ ప్రకటన విని, అనేకమంది హాతిమ్‌ను వెదకుటకు బయలుదేరిరి.

హాతిమ్ నివసించుచున్న గుహ సమీపమున ఇద్దరు వృద్ధదంపతులు కట్టెలు కొట్టుకొని సేదదీర్చుకొనుటకు కూర్చుండిరి.

వృద్ధురాలు: "మనము ఈ విధముగా కట్టెలు కొట్టుకొని జీవించుచుంటిమికదా! మన జీవితమంతయు కష్టములపాలైనది. ఈసమయములో హాతిమ్ మనకు దొరికినట్లయిన, రాజున కప్పగించి ఐదు వందల మొహరీలు బహుమతి పొందెదము. దానితో మన కష్టములు తొలగి, సుఖమగు జీవితముగడుపవచ్చును"

ఇది విని భర్త కోపముతో, "ఛీ, పాపాత్మురాలా!! నీకున్న దానితో తృప్తిపడుము. ఇతరులకు కీడు కోరుట పాపము. హాతిమ్‌ను పట్టి రాజున కప్పగించుటకు, ఆతడు

## ★ అక్కయ్య అపరాధ పరిశోధన ★

అక్కయ్య ఇవన్నీ ఊహించుకొంది. అక్కయ్య తెలివైందికాబట్టే కుర్రవాళ్ళను కొట్టక, తిట్టక ఎవరు దొంగో తెలుసుకుంది. ఇదీ మొత్తం మీద "అక్కయ్య అపరాధ పరిశోధన." సూర్యానికి నిండా పదేళ్లు లేకపోయినా వాడు పదితలలు గలిగిన "రావణాసురుడి"వంటివాడు. ఆనాడు శ్రీరాముడు రావణుని లోకకంటకుడని హతమార్చేడు. ఈనాడు అక్కయ్య సూర్యం తప్పపని చేశాడని వాడి నేమీ చేయకుండానే వాడిలో వొక విధమైన మార్పును తీసుకొచ్చింది.

పిన్ని అడిగింది, "ఏమే పెద్దమ్మాయ్! సూర్యం తీశాడని నీకెలా తెలిసిందే?" అని. "సూర్యం ఇంట్లో ఏంచేసినా ఎదురింటి వాళ్ళబ్బాయికీ పక్కింటివాళ్ళబ్బాయికీ, దొంగతనంగా తీసికెళ్ళి పెడుతుంటాడు. నేను వెళ్ళి వాళ్ళను కనుక్కొంటే వాళ్ళకి సూర్యం పటికబెల్లం ముక్కలు ఒక రంగులపెట్టితో తీసుకొచ్చి, కొద్దిగా పెట్టేడని చెప్పారు. వెంటనే దొంగ దొరికాడు! కాని నాపుద్దేశ్యం వాడిచేతనే చెప్పించాలని. చూశావా, మరి వాడిచేతనే చెప్పించాను!" అంది అక్కయ్య చిరునవ్వుతో. ★

### తేడాలు

బీరువాలో బిస్కెట్ల సీసా అందక అవస్థపడుతున్నాడు బాబురావు.

"అందని దానికోసం ఎందుకలా తిప్పలు పడతావు? నోట్లో నాలికలేదూ? అని కోప్పడింది వాళ్లమ్మ.

"ఉందమ్మా. అయితే నాలికకన్న చెయ్యే పొడుగుగా? అందుకని..." అన్నాడు బాబురావు.

మనకు ఏమి అపకారము చేసెను” అని మందలించెను.

వీరిసంభాషణ హాతిమ్ గుహాలో నుండి విని, “నా జీవితము కష్టముల పాలైనది; నేను రక్షింపబడుట స్వప్నములోని మాట. పోనీ ఈ ముసలివారికైనను సహాయపడినచో, వారు సుఖింతురు” అని భావించి, ఆ వృద్ధదంపతుల ఎదుటకు వచ్చి, “అయ్యా! నేనే హాతిమ్‌ను. నన్ను నౌఫల్ రాజువద్దకు తీసుకు వెళ్లుడు; మీకు బహుమతి లభించును; దానితో మీ కష్టములు తీరును” అని వారితో చెప్పెను.

ఆ మాటలకు వృద్ధుడు “అది అన్యాయము. డబ్బుకాసించి మిమ్ములను రాజున కప్పగించుటవలన, ఆతడు మిమ్ములను చంపించును. అటువంటి పాపమునకు నేను ఒడిగట్టను” అని చెప్పెను. దానికి హాతిమ్ “నేను ఎవరిచేతనైనను పట్టుబడకతప్పదు. ఆ బహుమానము వారికి లభించకమానదు. ఆ బహుమానము మీరే పొందినచో మీరు సుఖింతురు కదా! నన్ను తప్పక తీసుకు వెళ్లుడు” అని నిర్బంధించసాగెను. కాని ఆ వృద్ధుడు అంగీకరించలేదు. “మీరు గుహాలోనికి పోయి దాగుకొనుడు. ఎవరైనా చూచినచో బంధించి తీసుకొని పోవుదురు” అని వృద్ధుడు తొందరపెట్టసాగెను.

ఇంతలో కొందరు మనుష్యులు వచ్చి హాతిమ్‌ను బంధించి, రాజువద్దకు తీసుకు వెళ్లిరి. వృద్ధుడు కూడ విచారముతో వారిని వెంబడించెను. హాతిమ్‌ను చూడగానే నౌఫల్ రాజు సంతోషముతో “మీలో ఎవరు వీనినిపట్టి తీసుకునివచ్చితిరి” అని వారి నడగెను.

ఆ గుంపులోని వారందరు ‘నేనే తెచ్చితిని, నేనే తెచ్చితిని’ అని అరవసాగిరి. కాని, వృద్ధుడు మాత్రము విచారముతో అట్లే ఊరకుండెను.

అంతట హాతిమ్ రాజుతో “రాజా! వీరందరికి వెనుక నున్న వృద్ధుడు మాత్రమే నన్ను పట్టుకొనెను. మిగిలినవారందరు అసత్యము పల్కుచున్నారు.” అనెను. రాజు, వృద్ధుని నిజము చెప్పుమని అడిగెను.

వృద్ధుడు, “అయ్యా! హాతిమ్‌ను నేనుగాని, వీరుగాని పట్టుకొనలేదు. నా కష్టమును చూచి, నాకు సహాయము చేయగోరి హాతిమ్, తనను రాజున కప్పగించి బహుమతిని పొందుమని నాతో చెప్పెను. అందులకు నేను అంగీకరించలేదు. ఇంతలో వీరువచ్చి మమ్ములను వెంబడించిరి” అని జవాబిచ్చెను.

ఈ మాటలకు రాజు ఆశ్చర్యచకితుడై “హాతిమ్! నీవు చాల ఉదారస్వభావుడవు. ఇతరుల కష్టము చూచి సహించలేని దయార్ద్రహృదయుడవు. ఇతరుల మేలుకొరకు ప్రాణములు సహితము కోల్పోవసంసిద్ధుడవైతివి. అందుచే నిన్ను మెచ్చి నీ రాజ్యము నీకు తిరిగి యిచ్చుచుంటిని; సుఖముగా పాలించుకొమ్ము” అని చెప్పి వృద్ధునకు బహుమతి నిచ్చి, అసత్యవాదులను శిక్షించెను.

దీని అనంతరము నౌఫల్ హాతిమ్‌ను తన మిత్రునిగా చేసికొని, అతనిని క్షమాపణ వేడుకొనెను. ★

## కలసి కృషి చేదాం!

ఒక బడిపంతులు ఇంటికి ఒక దొంగ కన్నం వేశాడు. చీకట్లో తారట్లాడుతూ ఉండగా, ఆయన మేలుకుని “ఎవరది” అన్నాడు.

“నోరు మెదిపితే చంపేస్తాను. నాక్కావలసింది డబ్బు. అదేదో వెతుక్కుని నా దారిన పోతాను. అడ్డొస్తే జాగ్రత్త.” అన్నాడు దొంగ.

“అచ్చా. అడ్డురావడం ఎందుకు? నాక్కావలసిందికూడా డబ్బే. దీపం వెలిగిస్తా ఉండు. ఇద్దరం కలిసి వెతుకుదాం.” అన్నాడు బడిపంతులు.

* *

## ‘ఆయన ఇంట్లో ఉంటే’

ఋణదాత: నారాయణరావుగారు ఇంట్లో ఉన్నారండీ?”

నౌకరు: “ఉన్నారు. ఏం కావాలండీ.”

ఋణ: “అచ్చె నాకు పది రూపాయలు బాకీ అండీ. అడుగుదామని.”

నౌకరు: “మీకు ఇవ్వదగ్గ డబ్బు చేతులో ఉంటే, నారాయణరావుగారు ఇంట్లో ఎందుకుంటారు. సరదాగా ఉంటే వెళ్లి పలకరించి కుశలం అడగండి.”